


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 242 | మార్చ్ 19 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఇంధన సరఫరాపై ఒత్తిడి నేపథ్యంలో చైనాను అభ్యర్థించిన భారత్



మన దునియా,న్యూఢిల్లీ:మార్చి17

ప్రస్తుత పరిస్థితిని కోవిడ్-19 మహమ్మారితో పోల్చిన ప్రధాని మోదీ, ప్రపంచ స్థాయి సంక్షోభాలు వ్యవసాయానికి, ఎరువుల లభ్యతకు ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. కాగా, భారత్ విజ్ఞప్తిపై చైనా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారత్‌కు ఇంధన సరఫరా తగ్గిపోయి ఎరువుల ఉత్పత్తికి ముప్పు ఏర్పడుతోంది.

ఈ నేపథ్యంలో, యూరియా కార్గోల ఎగుమతులపై ఆంక్షలను సడలించాలని చైనాను భారత్ అభ్యర్థించినట్టు బ్లూమ్‌బెర్గ్ కథనం పేర్కొన్నది. యూరియా ఉత్పత్తికి కీలకమైన ద్రవీకృత సహజ వాయువు సరఫరాలకు హోర్ముజ్ జలసంధి మూసివేతతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో, కొన్ని యూరియా కార్గోల విక్రయానికి అనుమతించాలని భారత అధికారులు చైనా అధికారులను కోరినట్టు సమాచారం.

ప్రధాని మోదీ హామీ

మార్చి 13న అస్సాంలోని గౌహతిలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, “అంతర్జాతీయ సంక్షోభాలు వ్యవసాయంపై ప్రభావం చూపకుండా మేము చూసుకున్నాం” అని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి సమయంలో తీసుకున్న చర్యలను గుర్తుచేస్తూ, “అప్పట్లో సంక్షోభం నుంచి రైతులను రక్షించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేసింది” అని మోదీ పేర్కొన్నారు.“అంతర్జాతీయ మార్కెట్లో రూ 3,000 ధర పలికే యూరియా బస్తాను మన రైతులకు కేవలం రూ 300లకే అందించాం” అని ఆయన అన్నారు.ప్రస్తుతం భారత్ తక్షణ ఎరువుల కొరతను ఎదుర్కోనప్పటికీ, ఈ అంతరాయం సుదీర్ఘకాలం కొనసాగితే, జూన్‌లో నైరుతి రుతుపవనాల రాకతో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌కు ముందే మరిన్ని నిల్వలను సమీకరించుకోవాల్సిన ఒత్తిడి ప్రభుత్వంపై పడవచ్చు.

## త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి!

మన దునియా,హైదరాబాద్:మార్చి 18

జర్నలిస్టులను వేరు చేసే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు విపక్ష సభ్యులు జర్నలిస్టు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం తొలుత 252 జీవోను ఇచ్చిందని అయితే జర్నలిస్టు సంఘాల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో ఆ జీవోను సవరించి ఇచ్చా మని తెలియజేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపో హలను సృష్టిస్తున్నారని, అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ కమిటీని ఏర్పాటు చేశామని, ఇంకా ఏవైనా సవరణలు చేయాల్సిన అవసరం



## చైనాకు వెళ్లాల్సిన నౌక భారత్ వైపు ప్రయాణం.. స్పందించిన కేంద్రం

చైనాకు తరలిస్తున్న రష్యా చమురు ట్యాంకర్ అక్వాటైటాన్ భారత్ వైపు మళ్లిందనే వార్తలపై భారత ప్రభుత్వం స్పందించింది. ఆ రష్యన్ ట్యాంకర్‌కు సంబంధించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని



## మినిమం బ్యాలెన్స్‌పై రూ.19 వేల కోట్లు వసూలు

మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 18

పార్లమెంట్ వేదికగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా బ్యాంకుల మినిమం బ్యాలెన్స్ పెనాల్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న ఈ విధానాన్ని ఆయన నిశ్శబ్ద దోపిడీగా అభివర్ణించారు.గత మూడు సంవత్సరాల్లో



## మూసీ నది ప్రాజెక్టుపై అసెంబ్లీలో వాడి వేడి చర్చ!

మన దునియా,హైదరాబాద్:మార్చి18

తెలంగాణ అసెంబ్లీలో బుధవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చసాగింది. ముఖ్యంగా మూసి పునర్జీవన ప్రాజెక్టు వ్యయం మరియు అమలు తీరుపై బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, ప్రభుత్వాన్ని నిలదీశారు. పలు అంశాలపై ఇరువురి మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ క్రమంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.మూసీ నది ప్రాజెక్టుకు సంబంధించి ప్రశ్నోత్తరాలు చేపట్టగా.. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పలు అభ్యంత రాలు లేవనెత్తారు. డీపీఆర్ తయారైతే తమ ముందు పెట్టాలని అన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# మూసీ నది ప్రాజెక్టుపై అసెంబ్లీలో వాడి వేడి చర్చ!

(మొదటి పేజీ తరువాయి)

దీనికి మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. మంత్రి సమాధానం ఎవరికీ సంతృప్తిగా లేదని కేటీఆర్ పేర్కొన్నారు. మూసీలో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి మేము తీవ్రంగా వ్యతిరేకమని, అందుకే ఈరోజు సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీలో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి మేము తీవ్రంగా వ్యతిరేకం. అందుకే ఈరోజు సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఏది అంటే సమాధానం లేదు. ఎన్ని ఇళ్లు కూలగొడుతున్నారు అనేది కూడా సమాధానం చెప్పడం లేదని కేటీఆర్ అన్నారు. మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ డీపీఆర్ లేదని అంటున్నాడు. ప్రభు త్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్ వద్దు, బాధితులతోనే ప్రజలతోనే పెట్టాలని మేము డిమాండ్ చేశాము. అందుకే ప్రభుత్వ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు మేము హాజరు కాలేదని కేటీఆర్ అన్నారు.మూసీని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే ప్రవేశ పెట్టాలి. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్ కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ అన్నారు. 1400 ఇళ్లు కూల్చివేస్తా మని చెప్పి పదివేల ఇళ్లకు పైగా సంబంధించి నోటీసులిచ్చారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూలగొడుతుంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సమాఛారం లేదు. తన సొంత జిల్లాలోనే సమాచారం లేకపోవటం విడ్డూరంగా ఉందంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏసీబీ లోన్ లేదన్నారు. ప్రభుత్వం దగ్గర పైసులు లేవు, ప్రణాళిక లేదని కేటీఆర్ ఉన్నారు.

# అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్



అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) 'ఎగ్జిట్ బోనస్'గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది. అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. "గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు" అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# ఇంధన సరఫరాపై ఒత్తిడి నేపథ్యంలో చైనాను అభ్యర్థించిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

సురక్షితమైన ఎరువుల నిల్వలు

అయితే, ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ, "రాబోయే ఖరీఫ్ సీజన్‌ను ఎదుర్కోవడానికి అవసరమైన దృఢమైన-సురక్షితమైన ఎరువుల నిల్వలతో దేశం పూర్తి సన్నద్ధతతో ఉంది" అని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ మార్చి 6న ఒక ప్రకటనలో హామీ ఇచ్చింది 2025 మార్చి 6 నాటికి 12.98 మిలియన్ టన్నులుగా ఉన్న ఎరువుల నిల్వలు, ఏడాది తిరిగేసరికి 17.73 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని, ఇది వార్షిక ప్రాతిపదికన 36.5% పెరుగుదల అని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా, భారతదేశంలోని కొందరు ఎరువుల తయారీదారులు తమ కర్మాగారాలను మూసివేయడానికి లేదా వార్షిక నిర్వహణను ముందుకు జరపడానికి బలవంతం చేయబడ్డారని బ్లూమ్‌బెర్గ్ గతంలో నివేదించింది. భారత ఎరువుల పరిశ్రమకు ప్రస్తుతం వారి అవసరంలో కేవలం 70% గ్యాస్ మాత్రమే సరఫరా అవుతోందని ఆ కథనం పేర్కొంది.

దక్షిణాసియా దేశాల ఆందోళన..

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా పశ్చిమాసియా గుండా సాగే ప్రపంచ వాణిజ్యం దెబ్బతిన్న తరుణంలో, ఇంధన- ఆహార సరఫరాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కీలకమైన సరుకులను సురక్షితంగా ఉంచుకోవడానికి దక్షిణాసియా దేశాలు ఆశ్రయిస్తున్న అనేక అసాధారణ చర్యల్లో భాగంగానే ఈ పరిణామం కనిపిస్తోంది. బ్లూమ్‌బెర్గ్ ఉదహరించిన అజ్ఞాత అధికారుల సమాచారం ప్రకారం, దీనిపై చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి, ఎలాంటి నిర్ణయం తీసుకోబడలేదు. చైనా యూరియా ఎగుమతులు కోటా విధానం కింద అమలవుతాయి. వసంతకాలపు నాట్ల సీజన్ కోసం దేశీయ సరఫరాను భద్రపరుచుకున్న తర్వాతే, ఇతర దేశాలకు కోటాలను కేటాయిస్తుంది. కథనం ప్రకారం, గత ఏడాది అనుమతించిన షిప్‌మెంట్లలో భారత్‌కు కేటాయించిన కోటా కూడా ఉంది.

రాబోయే దిగుమతుల ప్రణాళిక

భారత్ 2026 ఫిబ్రవరి నాటికి 9.8 మిలియన్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకోగా, రాబోయే మూడు నెలల్లో అదనంగా మరో 1.7 మిలియన్ టన్నుల దిగుమతికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మార్చి 10న ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెలాఖరులోగా లేదా ఏప్రిల్ ప్రారంభంలో ప్రభుత్వం కొత్త యూరియా దిగుమతి టెండర్‌ను జారీ చేయవచ్చని బ్లూమ్‌బెర్గ్ కథనం పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారత్, వరి, గోధుమలతో పాటు చక్కెర, పత్తి వంటి ప్రధాన పంటలను అత్యధికంగా పండించి, ఎగుమతి చేసే దేశంగా ఉంది. ఎరువుల పరిశ్రమపై పడే ఎలాంటి ప్రభావమైనా -- అది స్వల్పకాలికమైనా, దీర్ఘకాలికమైనా -- చాలా తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. ఎందుకంటే, సుమారు 147 కోట్ల జనాభాకు ఆహారం అందించే భారతదేశ సామర్థ్యంపై ఇది ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది



## త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే సర్క్యులర్ జారీ చేయడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వచ్చే రెండు, మూడు నెల ల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పాలసీ ఓ రూపానికి తీసుకువచ్చామని త్వర లోనే ఫైనల్ చేస్తామని వివరించారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నా మని, కోర్టుల్లో ఆటంకాలు లేకుండా ఇళ్ల స్థలాల పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై ఇటీవల మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని అతి కొద్దిరోజుల్లోనే ఆ తీపి కబురు వినిపిస్తామన్నారు. జర్నలిస్టుల ఉద్యోగాల భద్రతా విషయంలో ఈ ప్రభుత్వం వెనకడుగు వేయబోదన్నారు.

## మినిమం బ్యాలెన్స్‌పై రూ.19 వేల కోట్లు వసూలు

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకులు కనీస నిల్వ లేదనే కారణంతో ఏకంగా రూ.19 వేల కోట్లు వసూలు చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తం ధనికుల నుంచి కాకుండా సామాన్య ప్రజల నుంచి వసూలు చేయబడిందని అన్నారు.

పేదలపై భారం

ఈ పెనాల్టీలు రోజువారీ కూలీలు, రైతులు, పెన్షనర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రాఘవ్ చద్దా ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర అవసరాల కోసం ఖాతాలోని డబ్బు తీసుకున్న తర్వాత కూడా బ్యాంకులు పెనాల్టీలు విధించడం అన్యాయమని ప్రశ్నించారు.ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకుల వసూళ్లప్రైవేట్ బ్యాంకులు సుమారు రూ.11 వేల కోట్లు, ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.8 వేల కోట్లు ఈ విధంగా వసూలు చేశాయని ఆయన వెల్లడించారు.ఈ పెనాల్టీలను పేదలపై విధించిన పన్నుగా ఆయన అభివర్ణించారు.పెనాల్టీల రద్దు డిమాండ్జన్ ధన్ ఖాతాలకు మినహాయింపు ఉన్నప్పటికీ సాధారణ సేవింగ్స్ ఖాతాదారులపై భారీ భారం పడుతోందని అన్నారు.ఈ నేపథ్యంలో మినిమం బ్యాలెన్స్ పెనాల్టీలను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్‌బీఐని రాఘవ్ చద్దా డిమాండ్ చేశారు.

## చైనాకు వెళ్లాల్సిన నౌక భారత్ వైపు ప్రయాణం.. స్పందించిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు.ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో చమురు కొరతను అధిగమించేందుకు రష్యా నుంచి భారత్ దిగుమతులు పెంచింది. ఈ నేపథ్యంలో చైనాకు వెళుతున్న ఇంధన ట్యాంకర్ భారత్ వైపు మళ్లిందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ ఇంధన ట్యాంకర్ కర్ణాటకలోని న్యూమంగళూరుకు ఈ నెల 21న చేరుకోనుందని కథనాలు పేర్కొన్నాయి. ఈ ట్యాంకర్ చైనాలోని రిజావో పోర్టుకు వెళ్లవలసిందని వెల్లడించాయి.

## తెలంగాణలో రానున్న నాలుగు రోజులు వర్షాలు.. పలు జిల్లాలకు హెచ్చరిక

తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురుతో పాటు కీలక హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో ఈ అకాల వర్షాలు పడుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాతావరణ శాఖ సూచన ప్రకారం.. రానున్న కొన్ని గంటల్లో రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, వికారాబాద్, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.

హైదరాబాద్‌పై కారుమబ్బులు.. భారీ వర్ష సూచన



ఇక, హైదరాబాద్‌పైనా వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ హైదరాబాద్ ప్రాంతంపై భారీ ఉరుములతో కూడిన తుపాను మేఘాలు కమ్ముకున్నాయని తెలిపింది. మహేశ్వరం, షాద్‌నగర్ మీదుగా వస్తున్న ఈ మేఘాలు ఇప్పటికే నగరాన్ని తాకాయని, దీని ప్రభావంతో శంషాబాద్, రాజేంద్రనగర్, బహదూరుపురా, కార్వాన్, కాటేదాన్, చంద్రాయణగుట్ట, చార్మినార్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, బండ్లగూడ జాగీర్ వంటి ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు విస్తరించనుందని అంచనా వేశారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట వంటి ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. ఈ అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉండరాదని హెచ్చరించారు. బలమైన గాలుల వల్ల హోర్డింగులు, పాత చెట్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని చెబుతున్నారు. అదేవిధంగా కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, ఆరబోసిన ధాన్యం విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కరీంనగర్ టూ టౌన్ ఎస్ఐ భార్య ఆత్మహత్య?

**మన దునియా,కరీంనగర్ జిల్లా:మార్చి18**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కరీంనగర్ జిల్లా పట్టణం లోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ భార్య దివ్య మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కరీంనగర్‌లోని హనుమాన్ నగర్‌లో నివాసముంటున్న దివ్య మంగళవారం ఇంట్లో గన్నేరు పప్పు నూరుకుని నీళ్ళల్లో కలుపుకుని తాగారు.కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించినా పరిస్థితి విషమించడంతో బుధవారం ఆమె ప్రాణాలు విడిచారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తీవ్రమైన కడుపునొప్పి భరించలేకనే దివ్య ఈ అఘాయిత్యానికి పాల్పడి నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే, పోలీసులు అన్ని కోణాల్లో నూ దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న వన్ టౌన్ పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ములుగు జిల్లా టిఎస్ ఎమ్మార్పీఎస్. జిల్లా అధ్యక్షుడిగా లాదెల్ల అశోక్.

**మన దునియా,ములుగు జిల్లా: మార్చి 18**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడిగా లాదేళ్ల అశోకు ని నియమిస్తూ ఉత్తర్ వాల్ జారీచేసిన, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగ. నా మీద నమ్మకముతో ములుగు జిల్లా అధ్యక్షుడు పదవులు అందించిన టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కు కృతజ్ఞతలు తెలుపుతూ. టీఎస్ ఎంఆర్పిఎస్.నా మీద వేసిన ఈ భారాన్ని ఈ బాధ్యతలను నా వంతు బాధ్యతగా నియమిస్తూ. నా దళిత జాతి నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటూ నా యొక్క సేవలను అందిస్తానని ములుగు జిల్లా టీఎస్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు లాదేళ్ల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్రి దినాకర్. నాయకులు జనార్ధన్. పులి ఆలిస్ మామిడి నరసింహ రాములు. జనార్ధన్. చిన్న అశోక్. బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి
దండోరా
# APHB, ఫ్లాట్ నెం. 7, ఉస్మానియా యూనివర్సిటీ రోడ్, విద్యానగర్, హైదరాబాద్-500044.
Cell : 9701296568
E-mail : mohankedasi@gmail.com
దళితరత్న
కేదాసి మోహన్ మాదిగ
MRPS స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్
Date : 17-03-2026

నియామక పత్రము

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడిగా. పెగడపల్లి గ్రామం. ములుగు మండలం ములుగు. జిల్లాకు చెందిన. లాదెల్ల. అశోక్ ను నియమిస్తూ ఈరోజు నియామక పత్రం అంద జేసిన MRPS స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. దళిత రత్న. కేదాసి. మోహన్ గారు ఈ నియామకం ఈరోజు నుండి. అమలులోకి వస్తుంది

K.Mohan
cell No, 9701296568



# ఉద్యానవన శాఖ... ఉన్నట్టా! ఉండి లేనట్టా?

**మన దునియా,జగిత్యాల జిల్లా: మార్చి18**

జగిత్యాల జిల్లాలో ఉద్యాన వన రైతుల స్థితిగతులు పట్టించుకోని ఉద్యానవన శాఖ ఉన్నట్టా లేక ఉండి లేనట్టా అని రైతు రాష్ట్ర నాయకులుడఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ పరాజితులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల అన్నారు. బుధవారం రోజున జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల ఉద్యాన రైతుల ఇబ్బందులు ఫోన్ ద్వారా తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అంటే ఉద్యాన పంటలకు చిరునామా అలాంటి జిల్లాలో ఉద్యాన వన శాఖ ఉన్నట్టా లేక ఉండి కూడా లేని కింద జమకట్టుకోవడం నా లేకపోతే మరీ మామిడి రైతులు ప్రతికూల వాతావరణ మార్పులతో తీవ్రంగా నష్టపోతున్న పరిశీలించడం ప్రభుత్వానికి నివిధించడం లాంటివి చేయకపోవడం కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు బాసటగా నిలవకపోవడం అంతేగాక నెలలు గా కంటికి కాయలు కాసేట్టు ఎదురు చూస్తున్న స్ప్రింక్లర్ పైపుల లబ్ధిదారుల సమస్య ఎన్ని సార్లు విన్నవించినా కనీస స్పందన లేకపోవడం అందులో ఒక్కో రైతు నుండి6500 రైతువాటగా తీసుకోవాల్సి ఉండగా 7500 అనగా ఒక్కో రైతు నుండి వెయ్యి ఇలా ఎంతో మంది నుండి పెద్ద ఎత్తున అక్రమంగా వసూలు చేయడం ఎంత దుర్మార్గపు చేర్యనో అందరూ గమనించాలని ఇలా నిర్లక్ష్యం, అసమర్థత కలిగి అవినీతి పాల్పడుతున్న జగిత్యాల జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పై తక్షణం కఠిన చర్యలు చేపట్టి ఉద్యానవన రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రెండు మూడు రోజుల్లో నిరసనలు చేపడతామని హెచ్చరించారు పనికి రాని అధికారుల వల్ల రైతులకు తీవ్ర నష్టం తో పాటు ప్రభుత్వానికి చెడ్డపేరని ప్రోస్తహించవద్దని హితువు పలికారు ఈ కార్యక్రమంలో ఐలేని కమలాకర్ రావు,బుచ్చి రెడ్డి,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**మన దునియా,హనుమకొండ జిల్లా:మార్చి 18**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది పండుగ మన తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే రోజు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఇంట సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆనందం నిండాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలోని అనుభవాలను పాఠాలుగా తీసుకుని, కొత్త సంవత్సరాన్ని ఆశావాదంతో ఆహ్వానించాలని అన్నారు. ఉగాది పచ్చడిలాగే ప్రతి ఒక్కరి జీవితం కూడా షడ్రుచుల సంగమంగా మారాలని, సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా ప్రతి వర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని హామీ ఇచ్చారు.ఈ ఉగాది పండుగ ప్రతి కుటుంబంలో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.



# కాకతీయ వర్సిటీలో చోరీ నెపం.. మనస్తాపంతో విద్యార్థిని మృతి.

**మన దునియా,వరంగల్:మార్చి 18**



కేయూలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ రెండో సంవత్సరం చదువుతున్న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడుకు చెందిన శ్రీవిద్య (20) పద్మాక్షి హాస్టల్ బి--బ్లాక్‌లో ఉంటున్న సమయంలో కొందరు సీనియర్ విద్యార్థులతో వివాదం ల్యాప్ టాప్, బంగారం చోరీ చేసిందని ఆరోపిస్తూ శ్రీవిద్యపై ఈనెల 2న వర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుఆ వస్తువులకు సంబంధించి డబ్బు చెల్లించాలని శ్రీవిద్య తల్లిదండ్రులకు పోలీసుల సమాచారం పోలీసుల విచారణ అనంతరం శ్రీవిద్యను ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా దుందిరాలపాడు గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి తీసుకెళ్ళిన తల్లి అంజమ్మ మనస్థాపంతో ఈనెల 7న ఎలుకలు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శ్రీవిద్య తనపై సహచర విద్యార్థులు దాడి చేశారని వీడియోలో తెలిపిన శ్రీవిద్య హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి.. ఈ ఘటనపై మధిర పీఎస్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మార్చి18**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యాని కేతన్‌లో ముంద స్తు ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను అధ్యాపకులు వివరించారు.ఉగాది అనగా నూతన సంవ త్సరానికి ఆరంభమని, ప్రకృతి మరియు కాల చక్రంలో చోటుచేసుకునే మార్పులను అనుసరించి ఈ పండుగను జరుపు కుంటామని పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలియజేశారు.ఉగాది పండుగలో ముఖ్య మైన ఉగాది పచ్చడి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, దానిలోని పదార్థాలు జీవితం లోని ఆనందం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం వంటి అనుభవాలకు ప్రతీకలని చెప్పారు. అనంతరం విద్యార్థుల చేతనే ఉగాది పచ్చడిని తయారు చేయించి, అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఉగాది పాటలు, భక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజిని. మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పీఎం-విద్యా లక్ష్మి యోజన.. హామీ లేకుండానే రూ. 10 లక్షల లోన్

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 18**



ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి యోజన కింద విద్యార్థులకు హామీదారులు లేకుండా రూ.10 లక్షల వరకు విద్యా రుణం పొందే అవకాశం ఉంది. ట్యూషన్ ఫీజు, హాస్టల్, పుస్తకాలు, ల్యాప్‌టాప్, జీవన ఖర్చులు అన్నీ ఇందులో కవర్ అవుతాయి. ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంక్ ఉన్న విద్యాసంస్థల్లో చదివే వారికి వర్తిస్తుంది. వార్షిక కుటుంబ ఆదాయం రూ.4.5 లక్షల లోపు ఉన్నవారికి పూర్తి వడ్డీ రాయితీ, రూ.8 లక్షల వరకు ఉన్నవారికి 3% సబ్సిడీ లభిస్తుంది. అధికారిక పోర్టల్ pmvidyalaxmi.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# అనుమానాస్పద రీతిలో తండ్రి, కుమార్తె సజీవ దహనమయ్యారు.

**మన దునియా,హనుమకొండ జిల్లా కాజీపేట,కడిపికొండ:మార్చి 18**



హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ రాజీవ్ గృహకల్పలో బుధవారం వేకువజామున నాలుగు గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. మృతులను తండ్రి రాజశేఖర్ (54), కుమార్తె రాజశ్రీ (24)గా గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగా అల్లుడు ప్రవీణ్ వారిద్దరినీ చంపినట్లు సమాచారం. సమాచారం అందుకున్న మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. ప్రవీణ్ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# బాధితులను మోసం చేసిన చిట్ ఫండ్ ఎండి అరెస్టు

**మన దునియా,ఆదిలాబాద్: మార్చి 18**



బాధితులను మోసం చేసిన చిట్ ఫండ్ ఎండి అరెస్టు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం, అక్షర చిట్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ పేరాల శ్రీనివాసరావును అరెస్టు చేశారు. డిపాజిటర్ల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు సేకరించి, గడువు ముగిసినా తిరిగి చెల్లించకుండా మోసం చేసినట్లు ఆరోపణలున్నాయి. బాధితులు రూ. 99 లక్షలు చెల్లించగా, వారికి సుమారు రూ. 1.11 కోట్లు తిరిగి ఇవ్వాల్సి ఉంది. శ్రీనివాసరావుపై రాష్ట్రవ్యాప్తంగా 96 కేసులు నమోదయ్యాయి.

# స్కూటీ డిక్కీలో రూ.8 లక్షలు మాయం: పట్టపగలు దొంగల దోపిడీ

**మన దునియా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్:మార్చి 18**



స్కూటీ డిక్కీలో రూ.8 లక్షలు మాయం: పట్టపగలు దొంగల దోపిడీ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మంగళవారం పట్టపగలు దారుణం జరిగింది. భూమి రిజిస్ట్రేషన్ కోసం బ్యాంకులో డ్రా చేసిన రూ.8 లక్షల నగదును స్కూటీ డిక్కీలోంచి దొంగలు అపహరించుకెళ్లారు. శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి తన స్కూటీపై తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోగానే, సీసీటీవీల్లో రికార్డయిన దృశ్యాల ప్రకారం, ఇద్దరు దొంగలు అతన్ని అనుసరిస్తూ వచ్చి, క్షణాల్లో డిక్కీ తెరిచి నగదును దోచుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# కామన్‌పల్లిలో వెలుగులు: సర్పంచ్, ఉపసర్పంచ్ చొరవతో వీధి దీపాల ఏర్పాటు!!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చి:18,**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం,చీకటి పడితే నడవడానికి ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీరుస్తూ కామన్‌పల్లి గ్రామంలో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గత కొంతకాలంగా గ్రామంలోని పలు వీధుల్లో సరైన వెలుతురు లేక రాత్రి వేళల్లో ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు స్పందించిన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్,స్వయంగా దగ్గరుండి వీధి దీపాల అమరికను పర్యవేక్షించారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లతో పాటు,కాలనీల్లోని చీకటి ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు."గ్రామ అభివృద్ధి మరియు ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత.చీకటి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి,నాణ్యమైన వీధి దీపాలను ఏర్పాటు చేయించాం" అని సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇస్లావత్ కరుణ,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యూపీఐ ద్వారా రూ.14 లక్షల 77 వేల లంచం తీసుకొని ఏసీబీ అధికారులు పట్టుబడ్డ సూపరింటెండెంట్

**మన దునియా,భద్రాద్రి:మార్చి18**




సంవత్సర కాలంలో రూ.14,77,003 లంచాలుగా తీసుకున్న కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఈగల మధుసూదన్ భద్రాద్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లోని ఒక బినామీ ఖాతాను ఉపయోగించి ఈ లంచాలు తీసుకున్న మధుసూదన్

# ఏప్రిల్ 5,6 తేదీలలో ఇంటర్ ఫలితాలు?

**మన దునియా హైదరాబాద్:మార్చి 18**



తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు తొమ్మిది లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరయ్యారు. అయితే, వారి భవిష్యత్తు ను నిర్ణయించే మూల్యాం కన ప్రక్రియ ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన కొనసాగుతోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే ఇంటర్ బోర్డు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించింది. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా పేపర్ల దిద్దుబాటు జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా రు. మరోవైపు.. ఈనెల చివరి నాటికి మూల్యంకన ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని ఇంటర్ బోర్డు గడువు విధించుకుంది. పేపర్లు దిద్దుబాటు పూర్త యిన వెంటనే మార్కుల నమోదు, ట్యాబులేషన్ వంటి సాంకేతిక ప్రక్రియలను చేపట్టనుంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తిచేసుకొని ఏప్రిల్ 5 లేదా 6 వ తేదీన పరీక్షల ఫలితాలను వెల్లడించేం దుకు ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈసారి ఫస్ట్ ఇయర్‌తో పాటు సెకండియర్ ఫలితాలనుకూడా ఒకేరోజు విడుదల చేసేందుకు బోర్డు కసరత్తు చేస్తోంది.జూన్ 1వ తేదీ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 1 నాటికి తరగతులు ప్రారంభమయ్యేలోపు ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించాలని భావిస్తోం ది. సప్లిమెంటరీ ఫలితాల ను కూడా ఆలోపే విడుదల చేయడం ద్వారా, విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా పైతరగతుల్లో చేరేందుకు వీలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు

# రెండవ రోజు కొనసాగుతున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు నిరసన

**మధ్యాహ్నం భోజన విరామం సమయంలో నల్ల రిబ్బన్స్ పెట్టుకొని నిరసన తెలిపిన ఉద్యోగులు**

**పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**

**మన దునియా,వరంగల్ జిల్లా: మార్చి18**



వరంగల్ జిల్లాలోని 32 డివిజన్ ప్రాంతంలో ఎస్.ఆర్. ఆర్.తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు లంచ్ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి వేతనాలు ప్రభుత్వం తక్షణమే వేతనాలు విడుదల చేయాలని ఉద్యోగులకు నిరసన వ్యక్తం చేసిన ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎమ్) కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుకు తమకు రావలసిన 5 నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెలల తరబడి జీతాలు అందక ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆవేదన జీవన సంక్షోభం వేతనాల అలస్యంతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు విద్యుత్ బిల్లులు పెండింగ్లో పడటం పిల్లల విద్యా ఫీజులు చెల్లించలేక ఒత్తిడి గురికావడం ఈఎంఐలు (వాయిదాలు) నిలిచిపోవడం (గత సంవత్సరం 2025 సెప్టెంబర్ నుండి జనవరి 2026 వరకు) మొత్తం 5 నెలల వేతనాలు బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వాన్ని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ ఆఫీసర్లు గుడి కందుల వాణి, మేకల మంజుల, ఫార్మసీ ఆఫీసర్ నూకల అంజి యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ జూకంటి మౌనిక, ఏ.ఎన్.ఎం.లు దాసరి నర్మద , కే.సంధ్య, ఆశా కార్యకర్త సులోచన మరియు తదితరులు పాల్గొన్నారు...

# కరీంనగర్ ఎక్సైజ్ సీఐ రాము ఇంట్లో ఏసీబీ సోదాలు!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:మార్చి18**

జగిత్యాల జిల్లాలో అర్ధరాత్రి ఏసీబీ సోదాలు ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది, కాగా అవినీతి కేసులో కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ సీఐ రామును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. సోదాల సందర్భంగా భారీ మొత్తంలో నగదు, బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కరీంనగర్ ఎక్సైజ్ సీఐ గుండెటి రాముతో పాటు అతడికి సహకరించిన జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడు జక్కని వేణును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. రాము వేములవాడ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన సమయంలో ఒక బెల్లం వ్యాపారి నుంచి పెద్ద మొత్తంలో మామూళ్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ సొమ్మును నేరుగా తీసుకోకుండా, ఉపాధ్యాయుడు వేణు బ్యాంకు ఖాతాల ద్వారా తన కుటుంబ సభ్యులకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. రాము నివాసంలో జరిపిన సోదాల్లో రూ. 20 లక్షల నగదును బంగారం స్వాధీనం చేసుకున్న ఏసీబీ, అధికారులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని ఈరోజు కోర్టులో హాజరు పరిచారు.



# నాపై ప్రేమను జగన్ కాదనలేరు విజయమ్మ ఆవేదన!



**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 18**

ఆస్తిపాస్తుల కంటే ఆత్మీయతలే మిన్న అని నమ్మే ఒక తల్లి, తన సొంత కుమారుడే కోర్టు మెట్లు ఎక్కిన వేళ పడుతున్న ఆవేదన చెన్నై ఎన్సీఎల్టీ వేదికగా బయటపడింది. సరస్వతి పవర్ షేర్ల బదలాయింపుపై జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌కు విజయమ్మ గట్టి కౌంటర్ ఇచ్చారు. నాపై ఉన్న ప్రేమ, ఆప్యాయతతోనే జగన్ ఆనాడు షేర్లను గిఫ్ట్ డీడ్ ద్వారా రాసిచ్చారు.. ఆ ప్రేమను ఆయన ఇప్పుడు కాదనలేరు అంటూ ఆమె పేర్కొన్న మాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తున్నాయి. ఒకప్పుడు ప్రేమ ఉందని ఇచ్చి, ఇప్పుడు ప్రేమ లేదని వెనక్కి తీసుకోవాలనుకోవడం రాజకీయంగానే కాకుండా నైతికంగా కూడా చర్చనీయాంశమవుతోంది.

బినామీ ఆరోపణలపై ధీటైన సమాధానం

ఈ వివాదంలో తన కుమార్తె షర్మిలకు తాను బినామీ ని అంటూ జగన్ చేసిన ఆరోపణలను విజయమ్మ తీవ్రంగా ఖండించారు. నేను ఎవరికీ బినామీని కాదు.. నా పిల్లల మధ్య సయోధ్య కుదర్చడమే తల్లిగా నా బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నప్పుడే ఆస్తుల పంపకాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఆ ప్రకారమే షర్మిలకు వాటా దక్కాలని ఆమె తన కౌంటర్‌లో గుర్తు చేశారు. ఒక తల్లిని బినామీగా చిత్రించడం పట్ల ఆమె తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ఆమె అఫిడవిట్ లోని పదజాలం స్పష్టం చేస్తోంది.

ఒప్పందం ప్రకారమే షేర్ల బదలాయింపు

2019లో జరిగిన ఎంఓయూ ప్రకారం జగన్ స్వచ్ఛందంగానే షేర్లను తనకు బదలాయించారని, అది చట్టబద్ధమైన ప్రక్రియేనని విజయమ్మ వివరించారు. ఆ షేర్లను తాను షర్మిలకు ఇవ్వడం అన్నది కుటుంబ ఒప్పందంలో భాగమే తప్ప, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని పేర్కొన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ప్రక్రియ అంతా జరిగిందని, ఇప్పుడు రాజకీయ కారణాలతో లేదా ఇతర విద్వేషాలతో కుమారుడు ఇలా ప్రవర్తించడం తల్లిగా తనను ఎంతో బాధిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

రాసిచ్చిన ఆస్తుల కోసం తల్లి, చెల్లిని వేధిస్తున్న జగన్

ఇప్పటికే రాసిచ్చిన ఆస్తుల కోసం జగన్ తల్లి, చెల్లిని ఇలా కోర్టుకు లాగడం.. వారు తమ ఆవేదనను కోర్టుల్లో అఫిడవిట్ల రూపంలో చెప్పుకుంటూడటం వారిని అభిమానించేవారిని వేదనకు గురి చేస్తోంది. జగన్ తీరుపై అసహనం వచ్చేలా చేస్తోంది. తల్లి, చెల్లి విషయంలో ఇంత కఠినంగా వ్యవహరించే జగన్ కు మానవత్వం ఎలా ఉంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి.

# హీరోయిన్ల పరువుతో తమిళ రాజకీయ ఆటలు !



**మన దునియా,తమిళనాడు: మార్చి18**

తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్న సమంయలో మహిళా నటీమణుల పట్ల కొందరు రాజకీయ నాయకులు ప్రదర్శిస్తున్న వైఖరి చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి, ప్రజా సమస్యలను చర్చించాల్సిన వేదికలపై వ్యక్తిగత విమర్శలు, అసభ్యకర వ్యాఖ్యలు రాజ్యమేలుతున్నాయి. తమిళనాడు రాజకీయ సంస్కృతిలో సినిమా రంగానికి, రాజకీయాలకు విడదీయలేని అనుబంధం ఉంది. అయితే, ఈ మధ్యకాలంలో కొందరు నేతలు విజ్ఞత మరిచి హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలను రోడ్డుకు ఈడుస్తున్నారు. గతంలో నటి త్రిషను లక్ష్యంగా చేసుకుని కొందరు రాజకీయ నేతలు ఆమె గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడగా, తాజాగా లేడీ సూపర్ స్టార్ యనతారపై అన్నాడీఎంకే సీనియర్ నేత షణ్ముగం చేసిన వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోశాయి.

**అధికారం లేనప్పుడే ఇలా ఉంటే.. అధికారం వస్తే ఎలా?**

రాజకీయాలతో ఏమాత్రం సంబంధం లేని నటీమణులను ప్రచారంలోకి లాగడం వెనుక కేవలం చౌకబారు పబ్లిసిటీ ప్లాన్లుఉన్నాయి. అధికారం లేనప్పుడే బహిరంగ సభల్లో ఇంతలా అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారు, రేపు చేతికి అధికారం వస్తే ఇలాంటి తారలతో ఎలా వ్యవహరిస్తారు అన్న ప్రశ్న ఇప్పుడు సామాన్య ప్రజల్లో తలెత్తుతోంది. దక్షిణ భారత నటీనటుల సంఘం కూడా ఈ ధోరణిని తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సమయంలో సిద్ధాంతాల మీద కాకుండా, మహిళా నటీమణుల వ్యక్తిత్వంపై దాడి చేయడం అనాగరికమని సంఘం స్పష్టం చేసింది.

**తమిళ ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది?**

రాజకీయ చతురత కంటే వ్యక్తిగత దూషణలే ప్రచార అస్త్రాలుగా మారుతున్న ఈ తరుణంలో, తమిళ ఓటర్ల స్పందన ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా మహిళా ఓటర్లు ఈ వ్యాఖ్యలను తమ ఆత్మగౌరవానికి జరిగిన అవమానంగా భావిస్తున్నారు. జయలలిత వంటి గొప్ప నాయకురాళ్లు పాలించిన రాష్ట్రంలో, మహిళా నటీమణులపై ఇలాంటి విమర్శలు రావడం ఆ పార్టీలకే నష్టం చేకూరుస్తుందని అంచనా వేస్తున్నారు. కేవలం మైకులు దొరికాయి కదా అని నోటికొచ్చినట్లు మాట్లాడే నేతలకు, ఈ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

మార్పు రావాల్సిన సమయం

అగ్ర తారలకే రక్షణ లేని చోట, సామాన్య మహిళల పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి తప్ప, ఒకరి వ్యక్తిగత జీవితాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదని రాజకీయ విశ్లేషకులు హితవు పలుకుతున్నారు. ఈ దారుణమైన ధోరణికి ఇప్పటికైనా చెక్ పడకపోతే, తమిళ రాజకీయాల ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉంది. ఈ అశ్లీల రాజకీయాల పై ప్రజల తీర్పు ఎలా ఉంటుందో మే 4న వెలువడే ఫలితాల్లో తేలిపోనుంది.

# ఎన్డీఏ గూటికి విజయ్ పార్టీ?.. తెర వెనుక పావులు కదుపుతున్న త్రిష!



**మన దునియా,తమిళనాడు: మార్చి 18**

తమిళనాడు రాజకీయాలు అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. అధికార డీఎంకేను ఎదుర్కోవడానికి ఎన్డీఏ కూటమి పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతుండగా, ఇప్పుడు నటి త్రిష పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీని ఎన్డీఏ కూటమిలోకి తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో నిర్వహించిన పలు సర్వేల ప్రకారం.. డీఎంకే కూటమికి 5 శాతం ఓట్ల ఆధిక్యం ఉన్నప్పటికీ, విజయ్ పార్టీ దాదాపు 12 శాతం ఓట్లను చీల్చే అవకాశం ఉందని తేలింది. ఈ ఓటు బ్యాంకు ఎన్నికల ఫలితాలను తారుమారు చేయగలదు కాబట్టి, విజయ్‌ను తమ వైపు తిప్పుకోవాలని ఎన్డీఏ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో విజయ్ పలు సమస్యలతో సతమతమవుతున్నారు. కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సీబీఐ విచారణ, ఆయన తాజా చిత్రం 'జననాయగన్' సెన్సార్ చిక్కులు, రూ.120 కోట్ల ఓటీటీ ఒప్పందం రద్దు కావడం వంటివి ఆయన్ను ఇబ్బందుల్లోకి నెట్టాయి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో విజయ్‌కు అత్యంత సన్నిహితురాలైన త్రిష రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గత వారం ఆమె ముంబైలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారని, ఆ తర్వాతే విజయ్‌కు సంబంధించిన కేసుల్లో కదలిక వచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మార్చి 15న సీబీఐ విచారణకు హాజరైన విజయ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా బయటకు రావడం, ఆగిపోయిన సినిమాకు సెన్సార్ బోర్డు పునఃపరిశీలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక త్రిష మంత్రాంగం ఉందనే వాదన వినిపిస్తోంది. కేవలం ఎన్డీఏకే కాకుండా, అన్నాడీఎంకే నేత పళనిస్వామి కుమారుడితోనూ త్రిష సమావేశం కావడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది.

# రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా కక్కునూరు వెంకటేష్ గుప్తాకు ఘన సన్మానం



**మన దునియా,రంగారెడ్డి జిల్లా: మార్చి18**

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కక్కునూరు వెంకటేష్ గుప్తాను ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని వెంకటేష్ గుప్తాను శాలువా, పూల మాలలతో ఘనంగా గౌరవించారు. ?సేవా గుణానికి దక్కిన గుర్తింపు.. ఎల్కుర్తి నారాయణ గుప్తా ?ఈ సందర్భంగా ఎల్కుర్తి నారాయణ గుప్తా మాట్లాడుతూ, కక్కునూరు వెంకటేష్ గుప్తాకు జిల్లా స్థాయి పదవి దక్కడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని కొనియాడారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సామాజిక సేవా కార్యక్రమాలే ఆయనను ఈ స్థాయికి చేర్చాయని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ?అంకిత భావం కలిగిన నాయకుడు: నీల రవీందర్ ?సామాజిక కార్యకర్త నీల రవీందర్ మాట్లాడుతూ, కార్యకర్తల పక్షాన నిలబడే నాయకుడు వెంకటేష్ గుప్తా అని ప్రశంసించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఆయన నియామకం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని, సామాజిక సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ?పాల్గొన్న ముఖ్యులు ?ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టంగుటూరి విజయకుమార్, బండారు శంకర్, గజవాడ యశ్వంత్, మలిపెద్ది శ్రీనివాస్ (పొట్టు) తో పాటు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ కమ్యూనిటీకి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయిలో ప్రాధాన్యత దక్కడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఈ సమస్య ఉన్నా సరైన తిండి తింటే బరువు తగ్గడం పెద్ద కష్టమేం కాదట



పీసీఓఎస్ ఒకసారి వచ్చిన తర్వాత చాలా కాలం పాటు సమస్యలు కలిగిస్తుంది. ఇది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా బరువు పెరగడం చాలా సాధారణం. కొంతమంది మాత్రం బరువు తగ్గలేమనుకుంటారు. కానీ ఇది కరెక్ట్ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో బరువును తగ్గించవచ్చు.పీసీఓఎస్ ఉన్న వారిలో ఇన్సులిన్ హార్మోన్ సరిగా పని చేయదు. దీని వలన గ్లూకోజ్ స్థాయిలు పెరిగి శరీరానికి ఇన్సులిన్ తగిన విధంగా స్పందించదు. దీని ఫలితంగా శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. ఇలా శరీర బరువు పెరుగుతుంది. అయితే ప్రతిరోజూ తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి బరువును నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. కానీ పీసీఓఎస్ ఉన్నవారిలో ఈ మంచి బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. అందుకే పెరుగు, చద్దన్నం, పచ్చళ్ళు, ఇడ్లీ, దోసె లాంటి పులియబెట్టిన పదార్థాలు తీసుకోవడం మంచిది.ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలేయదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యత కూడా చక్కబడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశాలు పెరుగుతాయి. ఓట్స్, బ్రొకోలి, అవకాడో, బెర్రీస్, తృణధాన్యాలు, యాపిల్స్ వంటి ఫలాలు తినడం మంచిది.పీసీఓఎస్ ఉన్నవారిలో శరీర వాపు ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా వాపు ఉండడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. దీన్ని తగ్గించేందుకు మెడిటెరేనియన్ డైట్ ఉపయోగపడుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె వంటివి ఉండాలి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలను ఆహారంలో చేర్చటం శరీరానికి మేలు చేస్తుంది. కొవ్వులంటే బరువు పెరుగుతుందనే భయం చాలా మందిలో ఉంటుంది. కానీ మంచి కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. అవకాడో, ఆలివ్ నూనె, నట్స్, కొబ్బరి నూనె వంటివి తినడం వల్ల ఆకలిని తగ్గించవచ్చు. దీని వలన బరువు తగ్గడం సులభమవుతుంది. కేవలం క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉండాలి. గుడ్లు, పాలు, మాంసం, చేపలు లాంటి ప్రోటీన్ ఉన్న ఆహారం తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. ప్రతివారం కనీసం మూడు రోజులు బరువులెత్తే వ్యాయామాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుంది. పూర్తి నిద్ర, ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం చేయడం వల్ల కూడా బరువు తగ్గడంలో సహాయం చేస్తాయి.

### ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

## ఈఎంఆర్ఎస్, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,

**కొత్తగూడ ఏహెచ్ఎస్ విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎం,వార్డెన్ల కు షోకాజ్ నోటీస్,**

**అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలలో ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి,**

**మన దునియా,మహబూబాబాద్: మార్చి 18**

మహబూబాబాద్ ::బుధవారం జిల్లా కలెక్టర్ కొత్తగూడ మండలం పోగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈఎంఆర్ఎస్ లోనీ తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టాక్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులు గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన జాగ్రత్తలు పాటించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో ప్రతి తరగతి గది, వసతి గృహంలోని రూములను, వంట సిద్ధం చేసే ప్రదేశం, డైనింగ్ హాల్, టాయిలెట్స్, డార్మెటరీలను తనిఖీ చేసి స్వయంగా విద్యార్థులతో మాట్లాడారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వాడాలని, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ లపై ప్రత్యేక దృష్టి



పెట్టే విధంగా అవగాహన కల్పించాలని, ప్రతి విద్యా సంస్థలు, వసతి గృహాలలో పిల్లల ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిస్టర్, అప్డేట్ చేసుకోవాలని, వంట నిమిత్తం ఎల్పిజి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ లో అలసత్వం వహించిన ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, వార్డెన్ అనూష, లకు శోకాజు నోటీస్ జారీ చేయాల్సిందిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు అందించే విద్యా, బోధనలు ఆహార పదార్థాల పంపిణీలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ గోవిందరావు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్, తదితరులు ఉన్నారు.

## సిద్దిపేటలో అభివృద్ధి పేరుతో ఎంత అవినీతి చేశారు ముందు ప్రజలకు చెప్పండి

- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రజల ధనంతో కట్టారు
- 10 సంవత్సరాలలో దోచుకున్న సొమ్ముతో కట్టినట్లు తెగ ఫీల్ అవుతున్నారు బిఆర్ఎస్ నాయకులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కార్యక్రమాన్ని అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు
- ఒకవైపు స్వాగతిస్తున్నాం అని చెప్పి మరోవైపు అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణములో మీకు రావలసిన వాటాల కమీషన్ రావడం వల్లే ఆలస్యమయింది
- తప్పు మీ దగ్గర పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శిస్తార
- మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలి ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు
- 10 సంవత్సరాలలో ధనిక రాష్ట్రం ను అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు మీ ప్రభుత్వమే
- రాష్ట్ర ఖజానాకు దోచుకొని నయాపైసా లేకుండా చేశారు
- గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు
- పైగా సిద్ధిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్నారు అని మాట్లాడేందుకు బీఆర్ ఎస్ నాయకులకు సిగ్గుండాలి
- ప్రభుత్వం నుండి నిధులు రాకుండా మీరే అడ్డుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ అప్రతిష్ట పాలు చేస్తున్నారు
- మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కబర్దార్ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్ గారు

**మన దునియా,సిద్ధిపేట:మార్చి 18**

10 సంవత్సరాలలో సిద్ధిపేటలో అభివృద్ధి పేరుతో ఎంత అవినీతి చేశారు ముందు ప్రజలకు చెప్పండి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్ గారు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో భుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్ గారు

మాట్లాడుతూ నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ ప్రజల ధనంతో కట్టారు అని 10 సంవత్సరాలలో దోచుకున్న సొమ్ముతో కట్టినట్లు బిఆర్ఎస్ నాయకులు తెగ ఫీల్ అవుతున్నారు అని అన్నారు. అధికారం ఉంది అని అడిగే వారు ఎవరు లేరు అని ధీమాతో 10 సంవత్సరాలలో లక్షల కోట్లు రూపాయలు దోచుకున్నారు అని అన్నారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీనీ ప్రజలకు ఉపయోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫ్యాకరీ ప్రాంభించేందుజు వస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ ఆయన కార్యక్రమాన్ని అడ్డుకుంటాం అని బిఆర్ఎస్ అంటున్నరు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకొదు అని హెచ్చరించారు. ఒకవైపు స్వాగతిస్తున్నాం అని చెప్పి మరోవైపు అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని మీకు తగిన బుద్ధి



చెబుతాము అని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణములో మీకు రావలసిన వాటాల కమీషన్ రావడం వల్లే ఫ్యాక్టరీ ప్రమేయం ఆలస్యమయింది అని ఆరోపించారు. తప్పు మీ దగ్గర పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శిస్తే సహించేది లేదు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలి అని మీరు మాట్లాడుతున్న మాటల్ని ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలలో ధనిక రాష్ట్రం ను అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు మీ ప్రభుత్వమే అని కదా అని రుజువు చేయగలరా అని అడిగారు. రాష్ట్ర ఖజానాకు దోచుకొని నయాపైసా లేకుండా చేశారు అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెల్లిస్తు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నరు అని అన్నారు. పైగా సిద్ధిపేట అభివృద్ధిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అడ్డుకుంటున్నారు అని మాట్లాడేందుకు బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలి అని అన్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాకుండా మీరే అడ్డుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ అప్రతిష్ట పాలు చేస్తున్నారు అని అన్నారు. మరోసారి ఆధారాలు లేకుండా మాట్లాడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కబర్దార్ అంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ చిన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని అన్నారు. అందుకే ఈ మధ్యలో జరిగిన అన్నీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు ఉన్నారు అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలి అని అంటే మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు గాయాజుద్దీన్ హర్షద్ రాజిరెడ్డి శేఖర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాయల్స్ సేల్ డీల్.. బరిలో 4 ప్రముఖ సంస్థలు?

**అమ్మకం విలువ రూ. 11 వేల కోట్ల పైమాటే..**

జైపూర్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్-19వ సీజన్ ఆరంభానికి సిద్ధమవుతున్న వేళ ఈ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మాదిరిగానే మరో ఫ్రాంచైజీ అమ్మకం ప్రక్రియ కూడా తుది దశకు చేరినట్టు తెలుస్తున్నది. రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)లోనూ యాజమాన్య హక్కులు మారనున్నట్టు వస్తున్న వార్తలకు బలం చేకూరుస్తూ నాలుగు ప్రముఖ కంపెనీలు ఆ ఫ్రాంచైజీని సొంతం చేసుకునేందుకు యత్నిస్తున్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. రాయల్స్ ఫ్రాంచైజీ అమ్మకం విలువ 1.1- 1.35 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ. 12 వేల కోట్లు) ఉండొచ్చని వ్యాపార వర్గాల అంచనా. ఆర్ఆర్‌ను దక్కించుకునే రేసులో భారత వ్యాపారరంగ దిగ్గజమైన ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు పలు ఇతర సంస్థలు ఆసక్తి చూపిస్తున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

ఆ ముగ్గురికి ప్రధాన వాటా

ఐపీఎల్‌లో అత్యంత ఆకర్షణ ఉన్న జట్లలో రాజస్థాన్ కూడా ఒకటి. ఈ లీగ్ తొలి సీజన్‌లో కప్పు గెలిచిన ఆర్ఆర్.. ఆ తర్వాత 17 సీజన్లుగా రెండోసారి విజేతగా నిలువకపోయినా రాజస్థాన్‌కు అభిమానుల్లో క్రేజ్ మాత్రం తగ్గలేదు. 2022లో ఫైనల్ చేరిన ఆ జట్టులో సమష్టితత్వం ఎక్కువ. స్టార్లతో సంబంధం లేకుండా విజయాలు సాధించే రాయల్స్ నుంచి ఇటీవలే ఆ జట్టుకు చాలాకాలంగా ఆడుతున్న సంజూ శాంసన్ గుడ్ బై చెప్పినా ఆర్ఆర్ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం యాజమాన్యంలో ఎమర్జింగ్ మీడియా ఐపీఎల్ లిమిటెడ్ గ్రూప్ ఓనర్ మనోజ్ బదాలెకు 65 శాతం వాటా ఉంది. రెడ్‌బర్డ్ క్యాపిటల్ పార్ట్‌నర్స్‌కు 15 శాతం, లచ్లాన్ ముర్డోచ్‌కు 13 శాతం వాటా కల్గి ఉన్నారు. రేసులో నలుగురు.. రాజస్థాన్‌ను దక్కించుకునేందుకు ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు ప్రముఖ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ (రాబ్ వాల్టన్), భారత మీడియా సంస్థ టైమ్స్ ఆఫ్ ఇండియా, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) అయిన క్యాప్రీ గ్లోబల్ రేసులో ఉన్నట్టు వినికిడి. ఈ సంస్థలు ఇప్పటికే బిడ్‌లు కూడా దాఖలుచేశాయని వ్యాపారవర్గాల్లో జోరుగా చర్చ నడుస్తున్నది. ఇదిలాఉండగా రాజస్థాన్‌లో యాజమాన్య మార్పులకు సంబంధించి బిడ్‌లు వచ్చినా ఆ ప్రక్రియ మాత్రం బీసీసీఐ పరిధికి లోబడే జరుగాల్సి ఉంది. దానికోసం ఆర్‌సీబీ అయినా, రాజస్థాన్ అయినా ఈ ఏడాది అక్టోబర్ దాకా వేచిచూడాల్సిందే. మరి అప్పటివరకూ ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరం. తొందరేం లేదు ఆర్‌సీబీ యాజమాన్య మార్పునకు సంబంధించి ఈనెల 31తో గడువు ముగియనుండగా రాజస్థాన్ మాత్రం అమ్మకం విషయంలో తొందరపడటం లేదు. తాము అనుకున్న డీల్ వస్తే (రూ. 12 వేల కోట్లకు పైగా)నే ఫ్రాంచైజీని అమ్మేయాలనే ఉద్దేశంతో ఆ జట్టు ఓనర్లు ఉన్నట్టు తెలుస్తున్నది. ముందు బిడ్‌లను ఆహ్వానించి ఆ తర్వాతే అమ్మకానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించనున్నట్టు సమాచారం. దీనిని హైప్రొఫైల్ స్పోర్ట్స్ డీల్ చేసే రైనీ గ్రూప్ పర్యవేక్షిస్తున్నట్టుగా వినికిడి. ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్‌లో చెల్సియా, మాంచెస్టర్ యూనైటెడ్ యాజమాన్య మార్పులు ఈ సంస్థ పర్యవేక్షణలోనే జరిగాయి.




# ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్.. పాట్ కమిన్స్ స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలు







2026 : ఐపీఎల్ సీజన్ 2026 ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌ను నియమించింది. అయితే, ఈ నిర్ణయం తాత్కాలికమే. ఎస్ఆర్‌హెచ్ జట్టుకు కొన్ని సీజన్ల నుంచి రెగ్యులర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్ కొన్ని ప్రారంభ మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. దీంతో కమిన్స్ ఎస్ఆర్‌హెచ్ జట్టుతో చేరేవరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఈ విషయాన్ని జట్టు యాజమాన్యం బుధవారం అధికారికంగా వెల్లడించింది.మరోవైపు ఎస్ఆర్‌హెచ్ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఇటీవలి టీ20 వరల్డ్ కప్‌లో ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో 193 స్ట్రైక్‌రేట్‌తో కిషన్ 317 పరుగులు చేశాడు. ఇక అభిషేక్ శర్మ పూర్తి స్థాయిలో రాణించకపోయినా.. కొన్ని మ్యాచుల్లో తనదైన శైలిలో ఆడి ఆకట్టుకున్నాడు. ఇషాన్ కిషన్ గత ఏడాది ఝార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్ (టీ20)లో ఝార్ఖండ్‌ను విజేతగా నిలబెట్టాడు. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ రాణించాడు. 10 మ్యాచుల్లో 197 స్ట్రైక్ రేట్‌తో 517 పరుగులు చేశాడు. ఫైనల్‌లో సెంచరీ కూడా సాధించి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ట్రోఫీని అందించాడు. అందుకే కెప్టెన్‌గా అతడికున్న అనుభవంతో ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ జట్టుకు కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ మంచి విజయాల్ని అందిస్తాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది.ఒకప్పుడు జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన ఇషాన్ కిషన్ ఇప్పుడు అద్భుతమైన ఆట తీరుతో ప్రామిసింగ్ ప్లేయర్‌గా మారాడు. పాట్ ప్రస్తుతం వెన్నెముక గాయంతో బాధపడుతున్నాడు. అందువల్లే ఆయన ప్రారంభ మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. ఇటీవలి టీ20 వరల్డ్ కప్‌లో కూడా పాల్గొనలేదు. ఈ నెల 28 నుంచి ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచులోనే ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ తలపడనున్నాయి.

# కమిన్స్ గైర్హాజరీలో కిషన్‌కు పగ్గాలు



హైదరాబాద్ : నిరుడు దేశవాళీల్లో సత్తాచాటి టీ20 ప్రపంచకప్‌లో అనూహ్యంగా జట్టులోకి వచ్చి భారత్‌కు మూడో కప్పును అందించడంలో కీలకపాత్ర పోషించిన ఇషాన్ కిషన్‌కు మరో బంపరాఫర్ దక్కిం ది. రాబోయే ఐపీఎల్ సీజన్‌లో అతడు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వెన్నుగాయం కారణం గా ఇంకా పూర్తిస్థాయిలో కోలుకోని రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్.. కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్న తరుణంలో సన్‌రైజర్స్ తాత్కాలిక సారథిగా ఇషాన్‌ను నియమించింది. అతడికి డిప్యూటీగా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను వైస్ కెప్టెన్‌గా ప్రకటించింది. కమిన్స్ ఎన్ని మ్యాచ్‌లకు దూరమవుతాడనే దానిపై స్పష్టత లేకపోయినప్పటికీ అతడు ఈనెల 23న ఫ్రాంచైజీతో కలుస్తాడని జట్టు వర్గాల సమాచారం. ఇక్కడే అతడి పునరావాసం కొనసాగనున్నట్టు తెలుస్తున్నది. ఎస్ఆర్‌హెచ్ ఈనెల 28న బెంగళూరులో డిఫెండింగ్ చాంపియన్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో ఐపీఎల్-19 ప్రారంభ మ్యాచ్‌తో టైటిల్ వేటను మొదలుపెట్టనున్న విషయం తెలిసిందే.

# సత్తాచాటిన రేసర్ నవీన్.. డబ్ల్యూఆర్‌సీ3 రేసింగ్‌లో మూసాతో కలిసి మూడో స్థానం



హైదరాబాద్, ఆట ప్రతినిధి : కెన్యా సఫారీ ర్యాలీ డబ్ల్యూఆర్‌సీ3 రేసింగ్‌లో భారత జోడీ నవీన్ పులిగిల్ల, ముసా షరీఫ్ సత్తాచాటారు. ఎఫ్ఐఏ వరల్డ్ ర్యాలీ చాంపియన్‌షిప్‌లో భాగంగా నైవీశాలో జరిగిన రేసులో హైదరాబాదీ నవీన్, ముసాతో మూడో స్థానంతో పోడియం ఫినిష్ చేశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతికూల పరిస్థితుల మధ్య జరిగిన ర్యాలీలో నవీన్, ముసా ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో ర్యాలీని 5 గంటల 22 నిమిషాల 17.9 సెకన్లలో ముగించిన ఈ జోడీ డబ్ల్యూర్‌సీ3 క్లాస్‌లో మూడో స్థానంతో పాటు ఆఫ్రికన్ ఏఆర్‌సీ3 క్లాస్‌లో రెండో స్థానం దక్కించుకుంది. అత్యంత హయ్యర్ క్లాస్ కార్లు పోటీపడ్డ రేసులో ఓవరాల్‌గా 24వ స్థానంలో నిలిచి ఆకట్టుకుంది.ఇటీవలే ఐఎన్ఆర్‌సీ 3టీ ఇండియన్ చాంపియన్‌గా నిలిచిన నవీన్..నైరోబీ ఆఫ్రికా ఈకో స్పోర్ట్స్‌లో ఫోర్డ్ ఫియెస్టా కార్‌తో 338.34కి.మీల దూరాన్ని చేరుకుని లక్ష్యాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ స్పందిస్తూ 'ఆఫ్రికాలో అప్పటికప్పుడు మారే వాతావరణ పరిస్థితులకు తోడు, రాళ్లతో కూడిన ప్రమాదకరమైన రోడ్లు, సవాలు విసిరే మలుపులు, రేసర్ల సామర్థ్యానికి పరీక్ష పెడుతాయి. ఇది మేము ఒక ర్యాలీగా భావించలేదు, వేగం, నియంత్రణతో కూడిన క్రమశిక్షణతో సాగింది. ప్రపంచ వేదికపై హైదరాబాద్‌తో పాటు దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉంది' అని అన్నారు.

# బుమ్రాకు ఆ నష్టాన్ని పూడ్చటమెలా?

**ఏం క్యాటగిరీ తీసేయడంతో రూ. 2 కోట్ల నష్టం**




ముంబై : టీమ్ఇండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా సెంట్రల్ కాంట్రాక్టుపై బీసీసీఐ పునరాలోచనలో పడిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. కొద్దిరోజుల క్రితమే బోర్డు ప్రకటించిన వార్షిక కాంట్రాక్టుల్లో బుమ్రాను 'ఏం' క్యాటగిరీ నుంచి 'ఏ'కు మార్చిన విషయం తెలిసిందే. గత సీజన్ వరకూ 'ఏం' గ్రేడ్ అనుభవించిన బుమ్రా.. యేటా రూ. 7 కోట్ల వార్షిక వేతనం పొందేవాడు. కానీ 'ఏ'కు మార్చడంతో అది కాస్తా రూ. 5 కోట్లు మాత్రమే పొందుతాడు. రోహిత్, కోహ్లీ టెస్టు, టీ20ల నుంచి తప్పుకోవడంతో బీసీసీఐ.. 'ఏం' గ్రేడ్‌ను తొలగించి 'ఏ'ను మాత్రమే ఉంచింది. వీటిలో బుమ్రా, జడేజాతో పాటు కొత్త కెప్టెన్ గిల్ చేరాడు. అయితే కాంట్రాక్టులు ప్రకటించినప్పుడు బీసీసీఐ.. ఏ గ్రేడ్‌కు ఎంత? అన్నదానిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు.అయితే మూడు ఫార్మాట్లలో ఆడుతూ భారత జట్టు కీలక ఆటగాళ్లలో ఒకడైన బుమ్రాకు రూ. 2 కోట్లు తగ్గించడం సరైంది కాదన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో బీసీసీఐ.. అతడికి పరిహారాన్ని ఎలా సర్దుబాటు చేయాలన్నదానిపై మల్లగుల్లాలు పడుతున్నది. ఇదే విషయమై బీసీసీఐ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'బుమ్రాకు పరిహారాన్ని ఎలా సర్దుబాటు చేయాలనేదానిపై చర్చిస్తున్నాం. జట్టులో కొంతమంది ఏడాది పొడవునా మెరుగైన ప్రదర్శనలు చేసినప్పటికీ వారి గ్రేడ్ తగ్గింది. కాంట్రాక్టుల్లో సవరణలు జరిగే అవకాశం లేకపోలేదు' అని తెలిపాడు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## నా అనుమతి లేకుండానే ఆ పని చేశారు..

## వివాదాస్పద పాటపై నోరా ఫతేహి క్లారిటీ

బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహి... 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాటపై చెలరేగిన వివాదంపై ఎట్టకేలకు స్పందించారు. ఈ పాట హిందీ వెర్షన్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, దాని నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ఓ వీడియో సందేశం ద్వారా స్పష్టం చేశారు. ఈ పాటను తన అనుమతి లేకుండానే హిందీలో డబ్ చేసి విడుదల చేశారని ఆమె ఆరోపించారు.ఈ పాటను తాను మూడేళ్ల క్రితం కన్నడలో షూట్ చేశానని, దానిని తర్వాత ఎలా మారుస్తారో తనకు తెలియదని నోరా తెలిపారు. "ఇది ఒక పెద్ద సినిమా కావడం, సంజయ్ దత్ లాంటి స్టార్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ఒప్పుకున్నాను. వాస్తవానికి ఇది 'నాయక్ నహీ ఖల్నాయక్ హూ మెయిన్' పాటకు రీమేక్ అనుకున్నాను" అని ఆమె వివరించారు. కన్నడలో సాహిత్యం తనకు అర్థం కాకపోవడంతో వారు చెప్పిందే నమ్మానని, అందులో అసభ్యత ఏమీ అనిపించలేదని అన్నారు.అయితే, హిందీలో డబ్ చేసి విడుదల చేయడానికి తన నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని, ఈ విషయం తన దృష్టికే రాలేదని ఆమె ఆరోపించారు. పాట లాంచ్ ఈవెంట్‌లో కూడా తనకు ఇబ్బందికరమైన అనుభవాలు ఎదురయ్యాయని నోరా వెల్లడించారు. లిరికల్ వీడియోలో బాగాలేని ఫొటోలు, తనతో పాటు సంజయ్ దత్‌కు సంబంధించిన ఏఐ ఫొటోను వాడటం చూసి చాలా చిరాకు పడ్డానని, అయినా నిగ్రహం పాటించానని చెప్పారు.హిందీ వెర్షన్ చూసిన తర్వాత ఇది కచ్చితంగా విమర్శల పాలవుతుందని ముందే ఊహించి, ఈ విషయం దర్శకుడికి చెప్పి ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విమర్శల కారణంగానే మేకర్స్ పాటను తొలగించారని, అందుకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. "ఇలాంటి కంటెంట్ సృష్టించే దర్శక, నిర్మాతలు బాధ్యత వహించాలి. ఇకపై నేను మరింత జాగ్రత్తగా ఉంటాను" అని నోరా పేర్కొన్నారు.

## 'సర్కే చునారే తేరీ సర్కే' పాట..

## క్షమాపణలు చెప్పిన గాయని మంగ్లీ

'సర్కే చునారే తేరీ సర్కే' పాట వివాదంపై ప్రముఖ గాయని మంగ్లీ స్పందించారు. తాను పాడిన ఈ పాట వివాదాస్పదం కావడంతో ఆమె క్షమాపణలు చెప్పారు. కన్నడ సినిమా 'కేడీ: ది డెవిల్' చిత్రంలోని ఈ పాటకు సంబంధించిన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. హిందీ పాటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అసభ్యకర పదాలు ఉండటంపై అందరినుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ పాటను మంగ్లీ పాడారు. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అన్ని ప్లాట్‌ఫామ్స్ నుంచి ఈ పాటను తొలగించినట్లు తెలిపారు. ఇది అనుకోకుండా జరిగిన పొరపాటు అని, అయినప్పటికీ క్షమాపణలు కోరుతున్నానని సామాజిక మాధ్యమ వేదికగా పోస్టు పెట్టారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయాలనే ఉద్దేశం తమకు లేదని తెలిపారు. లిరిక్స్‌లో మార్పులు చేశామని, ఈ పాట త్వరలో విడుదలవుతుందని వెల్లడించారు. మరోసారి ఇలాంటి పొరపాటు జరగదని పేర్కొన్నారు.





# హీరోల ఆలోచనా విధానంపై తాప్సీ విమర్శలు

బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది."ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది.కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో మంచి కథలను వదులుకోవడం వల్ల చిత్ర పరిశ్రమలో సమానత్వం అనేది ప్రశ్నార్థకంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. ప్రస్తుతం తాప్సీ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com